ప్రాజెక్ట్ అధికారి,రాజీవ్‌విద్యామిషన్(ఎస్.ఎస్.ఎ),ప.గో.జిల్లా, ఏలూరు వారి కార్యావర్తనములు

ప్రస్తుతం. శ్రీ ఎమ్. విశ్వనాథ్, ఎమ్. కామ్., ,

RAJIV VIDYA MISSION
WEST GODAVARI DIST.

ఆర్.సి.నెం. స్పెషల్/ఆర్.వి.ఎమ్. /జి /2012/నమోదు తేది. 04-06-2014

విషయము। రాజీవ్ విద్యామిషన్(ఎస్.ఎస్.ఎ),పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు-విద్య- ప్రాధమిక విద్య- 6-14 వయస్సు కలిగిన ప్రాధమిక స్థాయి విద్యార్థుల నమోదు కార్యక్రమము-సదరు కార్య క్రమం షెడ్యూల్ ప్రకారం నిర్వహించవలసినదిగా ఉపవిద్యాశాఖాధికారులు, మండల విద్యా శాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు క్లష్టర్ రిసోర్స్ పర్సన్స్ మొదలగు వారిని - ఆదేశించుట- గురించి.

సూచిక। 1) శ్రీయుత రాష్ట్ర పథక సంచాలకులు, రాజీవ్ విద్యామిషన్(ఎస్.ఎస్.ఎ), ఆం.ప్ర. హైదరాబాద్ వారు ది. 19-05-2014న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇచ్చిన మౌఖిక ఆదేశములు .

2) జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్, రాజీవ్ విద్యామిషన్(ఎస్.ఎస్.ఎ), ప.గో.జిల్లా, ఏలూరు వారి నోటు ఉత్తర్వులు తేది. 04-06-2014.

❋❋❋

శ్రీయుత రాష్ట్ర పథక సంచాలకులు, రాజీవ్ విద్యామిషన్(ఎస్.ఎస్.ఎ),ఆం.ప్ర.హైదరాబాద్ వారు ది.19-05-2014న జరిగిన వీడియోకాన్ఫరెన్స్ నందు ప్రస్తుత రాష్ట్ర విభజన నేపథ్యంలో ప్రతీసంవత్సరం జూన్ 1వ తేదీనుండి 12వ తేదీవరకు విధిగానిర్వహిస్తున్న 6-14 సం॥ వయస్సుకలిగిన బడిఈడు పిల్లల నమోదుకార్యక్రమం రాష్ట్రస్థాయిలో జరుపుకొను అవకాశంలేనందువలన ప్రతీ జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్‌వారి ప్రత్యేక అనుమతి తీసు కొని జరుపుకొన వలసినదిగా ఆదేశించియున్నారు.సదరు కార్యక్రమమును జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్, రాజీవ్ విద్యామిషన్(ఎస్.ఎస్.ఎ),ప.గో.జిల్లా,ఏలూరువారు ది.05-06-2014 నుండి 12-06-2014 వరకు 8 రోజులపాటు విధిగా నిర్వహించవలసినదిగా జిల్లా విద్యాశాఖ మరియు రాజీవ్ విద్యామిషన్ అధికారులు, మండల విద్యాశాఖా ధికారులు, ఉపాధ్యాయులు మరియు క్లష్టర్ రిసోర్స్ పర్సన్స్‌లను నోట్ ఉత్తర్వులు తేది. 04-06-2014 ద్వారా ఆదేశించియున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా నందు 0-30 మధ్య నమోదు వున్న పాఠశాలలు 866 వున్న దృష్ట్యా మరియు ప్రభుత్వ పాఠశాలలో నమోదుపెంచి 1 నుండి 8 తరగతుల వరకుగల ప్రాథమికవిద్యను బలోపేతం చేయవలసిన అవసరం ఉన్న దృష్ట్యా జిల్లాలోని అన్ని ప్రాథమిక,ప్రాథమికోన్నత మరియు ఉన్నతపాఠశాలల్లో 6-14 సం॥వయసు గల బడిఈడు పిల్లల నమోదు కార్యక్రమం తప్పనిసరిగా ది.05-06-2014 నుండి ది.12-06-2014 వరకు (8 రోజు లు)పాటు జిల్లా కలెక్టర్‌వారి ఆదేశముల మేరకు జరుపవలసినదిగా కోరడమైనది.సదరు కార్యక్రమంలో జిల్లాలోని అందరు విద్యాశాఖాధికారులు,ఉపాధ్యాయులు,సి.ఆర్.పి.లు మరియు అంగన్‌వాడీకార్యకర్తలు విధిగానిర్వహించి సదరు నివేదికలను జిల్లా రాజీవ్‌విద్యామిషన్ కార్యాలయమునకు సమర్పించవలసినదిగా కోరడమైనది.కార్యక్రమ షెడ్యూలు ఈ క్రింది చూపబడినది.

| వ.నెం | తేది | కార్యక్రమాలు |
|---|---|---|
| 1 | 5.6.2014 | మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయుల సమావేశం |
| 2 | 6.6.2014 | పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమావేశం,అంగన్‌వాడీ కేంద్రాలలో మరియు స్కూల్ క్యాచ్‌మెంట్ ఏరియాలో గల 5 ప్లస్ , 6-14 వయసు గల మరియు బడిబయట పిల్లలు గుర్తింపు |
| 3 | 7.6.2014 | హేబిటేషన్ స్థాయిలో సర్పంచ్, వార్డు సభ్యులు మరియు తల్లిదండ్రుల సమావేశం నిర్వహణ మరియు సహకారం కోరుట & ర్యాలీ నిర్వహణ |
| 4 | 8.6.2014 | తల్లిదండ్రుల కలయిక మరియు నమోదు కార్యక్రమం |
| 5 | 9.6.2014 | తల్లిదండ్రుల కలయిక మరియు నమోదు కార్యక్రమం |
| 6 | 10.6.2014 | తల్లిదండ్రుల కలయిక మరియు నమోదు కార్యక్రమం |
| 7 | 11.6. 2014 | తల్లిదండ్రుల కలయిక మరియు నమోదు కార్యక్రమం |
| 8 | 12.6.2014 | ఉచిత పాఠపుస్తకాలు మరియు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణి |

1)) ప్రస్తుత ప్రాథమికస్థాయి విద్యార్థుల నమోదు కార్యక్రమమును ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయు లు ఎటువంటి ఆర్జిత సెలవులు కోరకుండా స్వచ్ఛందంగా నిర్వహించవలసినదిగా జిల్లా కలెక్టర్ వారు ఆదేశించియున్నారు.

2) సదరు కార్యక్రమము ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయు అత్యున్నత ఆశయంతో ఏర్పాటు చేసినది కావడంచేత స్వచ్ఛందంగా 8 రోజుల పాటు నిర్వహించుటకు ఉపాధ్యాయ సంఘాలు మరియు జిల్లాలోని ఉపాధ్యాయులందరు సహకరించాలని కోరడమైనది.

3) ఈ కార్యక్రమ నిర్వహిణలో ఐ.సి.డి.ఎస్. ఆధ్వర్యంలో పనిచేయుచున్న అంగన్‌వాడీ కార్యకర్తలు కూడా విధిగా పాల్గొని ఉపాధ్యాయలతో కలసి క్యాచ్‌మెంట్ ఏరియాలోని 5ప్లస్ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయవలసియున్నది.

4) ఈ నమోదు కార్యక్రమం మండల , పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులందరు సమావేశం ఏర్పాటుచేసుకొని అందరు 6-14 వయసు కలిగిన పిల్లలను నమోదయ్యే విధంగా ప్రణాళిక తయారు చేసుకొని పని విభజన చేసుకొని విజయవంతం చేయవలెను.

5) ఒక్కొక్కరు కాకుండా అందరు ఉపాధ్యాయులు, అందరు విద్యార్థుల తల్లిదండ్రులను కలసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించడమైనది.

6) రాష్ట్ర విభజన నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ఎటువంటి నిధులు కేటాయించనందువలన స్వచ్ఛంధంగా నిర్వ హించవలసినదిగా కోరడమైనది.

7) 8 రోజుల పాటు ఈకార్యక్రమం నిర్వహించిన పిదప నిర్దేశిత ప్రొఫార్మాలో సదరు నివేదికలు రాజీవ్‌విద్యామిషన్ జిల్లా కార్యాలయమునకు జిల్లాలోని అందరు మండల విద్యాశాఖాధికారులు సమర్పించవలసినదిగా ఆదేశించ డమైనది.

8) జిల్లా విద్యాశాఖాధికారి మరియు ప్రాజెక్ట్‌అధికారి, రాజీవ్ విద్యామిషన్ వారు నిర్దేశించిన షెడ్యూలును విధిగా అమలు చేయవలెను.

9) ప్రవేశ దరఖాస్తులను విద్యార్థి తల్లిదండ్రుల వద్దకే తీసుకొని వెళ్లి అపుడే ప్రొఫార్మా పూర్తిచేసి తల్లిదండ్రులతో సంతకం చేయించవలెను. రోజువారి రిపోర్టు మండల విద్యాశాకాధికారి వారికి తెలియజేయవలెను.

10) మండల విద్యాశాఖాధికారి,మండల వనరులకేంద్రలో కార్యక్రమాలను ప్రత్యేక విభాగంఏర్పాటుచేసి సి.ఆర్.పి లు మరియు ఎమ్.ఐ.ఎస్/కంప్యూటర్ ఆపరేటరు,ఉపాధ్యాయుల నుండి నివేదికలు ప్రతీరోజు సేకరించవల సినదిగా కోరడమైనది.

11) రాజీవ్‌విద్యామిషన్ సెక్టోరల్‌అధికారులు కూడా వారికి కేటాయించబడిన మండలాలను సందర్శించి నమోదు కార్యక్రమం జరుపబడుచున్న విధానాన్నిపరిశీలించి రోజువారీ రిపోర్టు ఇవ్వవలసినదిగా ఆదేశించడమైనది.

12) జిల్లా ఉప విద్యాశాఖాధికారులు తమ డివిజన్ పరిధిలోగల మండలాలలను సందర్శించి మండల వారీ నివేదికలు పంపవలసినదిగా కోరడమైనది.

13) ది. 05-06-2014 నుండి ది. 12-05-2014 వరకు ఉదయం గం.7.00 నుండి గం. 11.00 వరకు ఎటువంటి సెలవులు లేకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాలని కోరడమైనది.

ప్రాజెక్ట్ అధికారి
ఆర్.వి.ఎమ్(ఎస్.ఎస్.ఎ)
ప.గో. జిల్లా, ఏలూరు

ప్రతి। జిల్లా విద్యాశాఖాధికారి, ప.గో.జిల్లా ఏలూరు వారికి సమాచారం నిమిత్తం
ప్రతి। ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐ.సి.డి.ఎస్. ఏలూరు వారికి
ప్రతి। అందరు ఉప విద్యాశాఖాధికారులకు
ప్రతి।అందరు మండల విద్యాశాఖాధికారులకు
ప్రతి। అందరుప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు
ప్రతి।అందరు క్లష్టర్ రిసోర్స్ పర్సన్స్‌కు
ప్రతి। అందరు మండల వనరుల కేంద్రంలో పనిచేసుచున్న కంప్యూటర్ ఆపరేటర్లుకు/ఎమ్.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లకు.